సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

కొండాపురం : రాష్ట్రంలో అన్నివిధాల సంక్షేమాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన శాంతినగర్, రామసుబ్బారెడ్డి నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పూర్తి స్థాయిలో పేదలకు సంక్షేమం అందాలంటే మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. టీడీపీ మరోసారి అబద్ధపు మాటలతో నమ్మించేందుకు వస్తోందని మోసపోవద్దన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. మండల నాయకుడు చింతరాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహాకమిటీ చైర్మన్ ఒంటిద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, కొండాపురం సింగిల్ విండో అధ్యక్షుడు కొండు వాసుదేవారెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు ఖాదర్‌బాషా, కొండు వినోద్‌కుమార్‌రెడ్డి, రామంజినేయుల్‌రెడ్డి, చోటు, సాయి, మాజీ ఎంపీటీసీ నక్కాబాషా, ప్రవీణ్‌యాదవ్, కిట్టయ్య పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని శివలింగంతోట ప్రాంతంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవలసిన బాధ్యత మనఅందరిపై ఉందన్నారు. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ పనులకు శంఖుస్థాపన, గండికోటలో ఓబెరాయ్ హోటల్స్ నిర్మాణాలకు శంఖుస్థాపన జరిగిందన్నారు. తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే వీలైనంత త్వరగా పనులు ప్రారంభమై నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ సింగరయ్య, కత్తి శ్రీనివాసుల రెడ్డి, బడిగించల చంద్రమౌళి, మార్బల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్(మైలవరం) : మండలంలోని దొడియం, నక్కోనిపల్లె, బూపుసానిపల్లె, తదితరల గ్రామాల్లో మైలవరం మండల ఎంపీపీ చేరేరెడ్డి సావిత్రి జెడ్పీటీసీ మహాలక్ష్మి, మాజీ మంత్రి పి.రామసుబ్బారెడ్డి సోదరుడు పి. గిరిధర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి తనయుడు వెంకటశివారెడ్డిలతో కలసి ప్రాచారం నిర్వహించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని కదిరివారిపల్లె, సిర్రాజుపల్లి గ్రామాలలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్ రెడ్డిలను మళ్లీ రెండవసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని కోరారు.


కొండాపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి


అంబవరంలో ప్రచారంలో పాల్గొన్న పీ రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యమని సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి తెలిపారు. మండలంలోని బుగ్గలేటిపల్లె, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, వేయించి కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మునయ్య, నారేనాగరాజు, ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు నాగముని, వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, నాయకులు గుత్తిరెడ్డి లక్ష్మీరెడ్డి, నీలకంఠరెడ్డి, గుడా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : మండలంలోని నల్లింగాయపల్లె, అగస్త లింగాయపల్లె, జె.కొత్తపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం పలు కుటుంబాలు వైఎస్సార్ సీపీ లో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖ ర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారె డ్డి, శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయరెడ్డి, రామలక్ష్మీరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, సాదిక్, నిఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని అంబవరం, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, పార్టీ నేతలు మల్లికార్జునరెడ్డి, పాలెంపల్లె విశ్వనాథరెడ్డి, ఎస్.ఓబుల్‌రెడ్డి, బసిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్‌రె డ్డి, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, రాజారెడ్డి, ఆర్.ఓబుల్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, సుబ్బరాయుడు, బీవీ కృష్ణారెడ్డి, కృష్ణయ్య, జగన్‌మోహన్‌నాయడు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి : వెల్లటూరు, ఎగువపల్లె, పెండ్లిమర్రి, చీమలపెంట, నందిమండలం గ్రామాలల్లోని ఎస్సీ కాలనిల్లో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి కె.శరత్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రుక్మిణీ, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, ఆ వార్డు కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డిలతో కలసి బాకరాపురం, ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి, రామాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడిరమణ, రాజశేఖర్, ఖాదర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు కొంగనపల్లి మురళీ, సిద్ధయ్య, పద్మనాభరెడ్డి, సంపత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు మనమందరం కృషిచేయాలని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని ఊడవగండ్ల గ్రామంలో ఆయన తన కుమారుడు అభినయ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఊడవగండ్ల వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, ఈశ్వరయ్య, మాజీ సర్పంచు శివగంగిరెడ్డి, మహనంది రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేఏసీ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, బాలగంగిరెడ్డి, బాలనరసింహారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

వేములలో..

వేముల : పేదల కోసం పాటుపడుతున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని వి.కొత్తపల్లెలో ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్ణారెడ్డిలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, లీలావతి, సర్పంచు శ్రీనివాసులు, మాజీ సర్పంచు గంగరాజు, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ నేతలు సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, యువరాజురెడ్డిలు మండలంలోని కుప్పాలపల్లి, తాళ్లపల్లి, ముసల్‌రెడ్డిగారిపల్లె, మల్లెపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మళ్లీ 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి కూటమి పేరుతో జెండాలు జతకట్టి టీడీపీ, జనసేన, బీజేపీలు ప్రజల ముందుకు వస్తున్నాయని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచులు లక్ష్మిదేవి, విజయకుమారి, ఎంపీటీసీ మిట్టా శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు బంకా సోమేశ్వరరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగమునిరెడ్డి, నారాయణరెడ్డి, రామగంగిరెడ్డి, రామశేఖర్‌రెడ్డి, శ్రీరామరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లింగాల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని లోపట్నూతల గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబు రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లోపట్నూతల గ్రామ నాయకులు వెంగల్‌రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి (బాబు), శివారెడ్డి, శంకరయ్య, కొండయ్య, సర్పంచు పార్వతమ్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేస్తే మనందరికి మళ్లీ మంచి రోజులు వస్తాయని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి లు తెలిపారు. మండలంలోని నెరుసుపల్లె గ్రామం దేవరగుట్టపల్లెలో వారు ఇటింటా ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాదవీబాలకృష్ణ, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, రమణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లె, ఉకచింతలపల్లె, ఉప్పలవాండ్లపల్లె ల్లో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ హర్షాద్, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ చంద్ర, నేతలు రెడ్డెప్పరెడ్డి, మధు, ఓబులేసు, బాబు, ఏసోబు, దేవభాస్కర్, అక్బర్ వల్లి, జగదీష్, గోసలాదం పాల్గొన్నారు.


పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు


తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, వైఎస్ అభినయ్‌రెడ్డి, తదితరులు


వేముల : కొత్తపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, తదితరులు


వేంపల్లె : ఓట్లు అభ్యర్థిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, యువరాజురెడ్డి


లింగాల : లోపట్నూతలలో అవ్వను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


చక్రాయపేట : దేవరగుట్టపల్లెలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ రాహుల్‌రెడ్డి, రోహన్‌నాగిరెడ్డి


చింతకొమ్మదిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి


కమలాపురం : నల్లింగాయపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి


కమలాపురంలో పార్టీలో చేరిన వారితో డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి

హ్యాట్రిక్ సాధిస్తా..

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో మూడవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధిస్తానని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కమలాపురంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సాధారణ ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానన్నారు. అలాగే సీఎం జగనన్న, తాము ఎక్కడికి ప్రచారానికి వెళ్లిన ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని, 175 సీట్లు కైవసం చేసుకుంటామన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు, తలపనూరు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉరుటూరు కాలనీ అనంతరం తలపనూరు గ్రామంలో ప్రచారం ఉంటుందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యూత్‌వింగ్ జనరల్ సెక్రటరీగా రాజేష్

పులివెందుల రూరల్ : జిల్లా యూత్‌వింగ్ జనరల్ సెక్రటరీగా పులివెందుల నగరిగుట్టకు చెందిని సాతుపాటి రాజేష్‌కు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు నుంచి ఉత్తర్వులు అందాయి. ఎంపీక చేసినందుకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహరరెడ్డి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

జగనన్నతోనే వడ్డెరులకు సముచిత న్యాయం




సమావేశానికి హాజరైన వడ్డెరులు, మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల : నియోజకవర్గం వడ్డెర సామాజిక వర్గీయుల ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబీకులకు వడ్డెర సామాజిక వర్గీయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. విశిష్ట అతిథిలుగా పాల్గొన్న పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులకు రూ.4045 వేల కోట్లను 11 లక్షల మందికి ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గ ప్రజలు అఖండ మెజార్టీ అందించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. వైఎస్సార్ జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కార్యదర్శి దేరంగుల ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గీయులు తమ అమూల్యమైన ఓటును వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డిలకు వేయాలన్నారు. పులివెందుల జేసీఎస్ కన్వీనర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగ అధ్యక్షుడు బత్తల వెంకటరమణ, మాజీ డీఎస్పీ, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణుగోపాల్, పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యదర్శి హాల్ గంగాధరరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర సామాజిక వర్గ ప్రజలు సీఎం జగన్ వెంట ఉన్నారన్నారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యదర్శి హాల్ గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రామరాజు, వెంకటస్వామి, కొండయ్య, అమర్, మునీంద్ర, లోకేష్, సిద్ధగురుడు, వేంపల్లె, చక్రాయపేట, పులివెందుల, తొండూరు, లింగాల, సింహాద్రిపురం, వేముల, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పీ రవీంద్రనాథ్‌రెడ్డి నామినేషన్



కమలాపురం : కమలాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1గంట లోపు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి

వేముల : మండలంలోని వి.కొత్తపల్లెలో టీడీపీకి చెందిన 20 కుటుంబాల వారు ఆదివారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, సర్పంచు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి బలవంతంగా కండువాలు వేశాడు


గురుప్రసాద్, గురునాథ్‌లకు పార్టీ కండువా వేసిన వైఎస్ అభిషేక్‌రెడ్డి

లింగాల : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీటెక్ రవి తమ ఊరికి ప్రచారానికి వచ్చి తమకు బలవంతంగా కండువాలు వేశారని లింగాల మండలం రామెట్లపల్లె గ్రామానికి చెందిన చల్లా గురుప్రసాద్, గురునాథ్‌లు ఆదివారం లింగాల మండలం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి విన్నవించారు. వైఎస్ అభిషేక్‌రెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మొదటి నుంచి వైఎస్ కుటుంబ అభిమానులమన్నారు. వైఎస్ అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఇలా బలవంతంగా ప్రజలను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు అంబకపల్లె బాబు, నాగేంద్ర రెడ్డి, జగన్ రెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లె గ్రామంలో నాలుగు రోజులుగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఆదివారం గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి సభ్యులు అర్చకులు ఘనంగా స్వాగం పలికారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన బండలాగుడు పోటీలలో వైఎస్సార్ జిల్లా చౌటపల్లెకు చెందిన మార్థల చంద్రోబుల్‌రెడ్డి ఎద్దులు మొదటి బహుమతిని సాధించాయి. అనంతపురం జిల్లా గార్లదినె మండలం రమేష్‌కు చెందిన ఎద్దులు రెండవ బహుమతి, నంద్యాల జిల్లా గుంపరమనుదిన్నె కుందురు రాంబూపాల్‌రెడ్డి ఎద్దులు మూడవ బహుమతి, నాలుగవ బహుమతి, ఐదవ బహుమతి అనంతపురం జిల్లా నారాయణపురం షేక్ మహబూబ్ బాషకు చెందిన ఎద్దులు సాధించాయి. మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.80వేలు, మూడవ బహుమతి రూ.60వేలు, నాల్గవ బహుమతి రూ.40వేలు, ఐదవ బహుమతి రూ.30వేలు నిర్వాహకులు అందజేశారు. మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

పులివెందుల రూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్ అన్నారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. 2014 ముందు రాష్ట్రాన్ని విభజించి తీవ్ర అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలుగుదేశం నాయకులతో కుమ్మక్కై శవ రాజకీయాలు చేస్తున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

ఘనంగా ముద్దల పండుగ


పాతసంగటిపల్లెలో సిరిబండిని లాగుతున్న ఎద్దులు

పెండ్లిమర్రి : మండలంలోని పెండ్లిమర్రి, చిన్నదాసరిపల్లె, కోరవాండ్లపల్లె, చింతవాండ్లపల్లె, వెల్లటూరు, శవాస్కస్‌పల్లె తదితర గ్రామాల్లో ప్రజలు ముద్దల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామదేవతలు గంగమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మలకు భక్తులు పూజలు చేసి ఇళ్ళల్లో చల్లముద్దలు ఏర్పాటు చేసుకుని విందు భోజనాలు చేశారు. పాతసంగటిపల్లె గ్రామంలో గాలిదేవర జాతర ఎద్దులచే సిరిబండి కట్టి వైభవంగా నిర్వహించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్‌ఫ్రంట్‌లో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. కడప కిషోర్ డ్యాన్స్ అకాడమీ మాస్టర్ కిషోర్ శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షించారు.

